

https://epaper.agranetha.com

RNI NO : TELTEL/2015/66279

# అగ్రనేత

తెలుగు దినపత్రిక

Telugu Daily

ఆంధ్రప్రదేశ్ - తెలంగాణ ఎడిటర్ : ఉప్పగల్ల సంతోష్ కుమార్ సంపుటి : 09 సంచిక : 141 పేజీలు : 6 వెల: రూ : 2 ఆదివారం, 28 జులై 2024

## వికసిత్ భారత్ లక్ష్యం..

### నీతి ఆయోగ్ సమావేశంలో ప్రధాని మోదీ కీలక వ్యాఖ్యలు..



అగ్రనేత న్యూస్ : ప్రధాని మోదీ అధ్యక్షతన జరిగిన నీతి ఆయోగ్ సమావేశంలో పలు కీలకనిర్ణయాలు తీసుకున్నారు. 2047 నాటికి వికసిత్ భారత్ లక్ష్యంగా పనిచేయాలని ముఖ్యమంత్రులకు ప్రధాని మోదీ దిశానిర్ధేశం చేశారు. నీతి ఆయోగ్ సమావేశానికి ఏడుగురు విపక్ష పాలిత రాష్ట్రాల సీఎంలు డుమ్మా కొట్టారు . కేంద్ర బడ్జెట్‌లో తమకు అన్యాయం జరిగిందని నిరసన తెలిపారు. ఢిల్లీలోని రాష్ట్రపతి భవన్ సాంస్కృతిక కేంద్రంలో నీతి ఆయోగ్ 9వ గవర్నింగ్ కౌన్సిల్ సమావేశం జరిగింది. నీతి ఆయోగ్ సమావేశం నుంచి బెంగాల్ సీఎం మమతా బెనర్జీ.. మధ్యలోనే వాకౌట్ చేయడం చర్చనీయాంశంగా మారింది. బిహార్ సీఎం నితీష్‌కుమార్ అనారోగ్యం కారణంగా నీతి ఆయోగ్ సమావేశానికి హాజ-రుకాలేదు. ఆయన తరపున డిప్యూటీ ముఖ్యమంత్రులు సామ్రాట్ చౌదరి , విజయ్‌సిన్హా సమావేశానికి హాజరయ్యారు. తన మైక్‌ను కట్ చేశారని బెంగాల్ సీఎం మమత సమావేశం నుంచి వాకౌట్ చేయడం సంచలనం రేపింది. చంద్రబాబు 20 నిమిషాలు, ఇతర నేతలు 15 నిమిషాలు మాట్లాడారని, తనకు మాత్రం మైక్ కట్ చేశారని మమత ఆరోపించారు. తాను మాట్లాడుతుంటే అడ్డుకున్నారని, ఇది బెంగాల్‌కు, ప్రాంతీయ పార్టీలకు అవమానమన్నారు ఆమె. నీతి ఆయోగ్‌ను రద్దు చేసి ప్లానింగ్ కమిషన్‌ను తేవాలని మమత డిమాండ్ చేశారు.వికసిత్ భారత్, వికసిత్ ఏపీ లక్ష్య సాధనకు అమరావతి, పోలవరం ప్రాజెక్టులు ఏ విధంగా ఉపకరిస్తాయో సమావేశంలో చంద్రబాబు వివరించారు. ఇక బడ్జెట్‌లో ఏపీకి ప్రత్యేక కేటాయింపులు జరిపినందుకు నీతి ఆయోగ్ సమావేశంలో ప్రధాని మోదీకి చంద్రబాబు కృతజ్ఞతలు తెలిపారు.ప్రపంచంలో మూడో అతిపెద్ద ఆర్థికవ్యవస్థగా భారత్ ఎదగడానికి, 2047 నాటికి మన ఆర్థిక వ్యవస్థను 30 లక్షల కోట్ల డాలర్ల స్థాయికి తీసుకెళ్లడం పైనా ప్రధానంగా చర్చించారు. ప్రజల జీవనాన్ని సులభతరం చేసేందుకు నాణ్యమైన విద్యుత్, శుద్ధి చేసిన తాగు నీరు, నాణ్యమైన వైద్యసేవలు, పా-ఠశాలలను అందుబాటులో ఉంచేందుకు ఏం చేయాలన్నదానిపై కూడా సమావేశంలో దృష్టి పెట్టారు.

## 'వచ్చే 90 రోజుల్లో

## 30 వేల కొలువులు భర్తీ చేస్తాం..



### జాబ్ క్యాలెండర్ ప్రకారంగానే ఉద్యోగాలు' సీఎం రేవంత్

హైదరాబాద్, జులై 27: తమ ప్రభుత్వం జాబ్ క్యాలెండర్ అనుగుణంగానే ఉద్యోగ నియామకాలు చేబడుతోందని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఇప్పటి వరకు మొత్తం 31వేల ప్రభుత్వ ఉద్యోగాలు భర్తీ చేశామని, రాబోయే 90 రోజుల్లో మరో 30వేల ఉద్యోగాలను భర్తీ చేసేందుకు నోటిఫికేషన్లు జారీ చేశామని రేవంత్‌రెడ్డి అన్నారు. డీఎస్సీ ద్వారా 11వేల ఉపాధ్యాయ పోస్టులతోపాటు గ్రూప్-1, 2, 3 ఖాళీలతోపాటు ఇతర శాఖల్లోని పలు పోస్టులను భర్తీ చేయనున్నట్లు ఆయన తెలిపారు. సంవత్సరం తిరిగే సరికల్లా 60 వేలకు పైగా నియామకాలు చేపట్టి నిరుద్యోగుల్లో విశ్వాసం కల్పించబోతున్నామని ఆయన వివరించారు. ప్రతి ఉద్యోగాన్ని జాబ్ క్యాలెండర్‌కు అనుగుణంగానే భర్తీ చేసా-మని సీఎం రేవంత్ అన్నారు. రంగారెడ్డి జిల్లా వట్టినాగులపల్లిలోని తెలంగాణ స్టేట్ ఫైర్ సర్వీసెస్, సివిల్ డిఫెన్స్ శిక్షణ సంస్థలో శుక్రవారం ఫైర్‌మెన్ పాసింగ్ అవుట్ పరేడ్ నిర్వ హించారు. ఈ కార్యక్రమానికి హాజరైన ముఖ్యమంత్రి రేవంత్.. 157 మంది డ్రైవర్ ఆపరేటర్లకు కొత్తగా నియామకపత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో సీఎం రేవంత్ మాట్లాడుతూ.. యువత ఏ ఆకాంక్షతో తెలంగాణ ఉద్యమ పోరాటంలో పాల్గొన్నారో.. ఆ ఆకాంక్షను గత ప్రభుత్వం నెరవేర్చలేదని అన్నారు. గడిచిన పదేళ్లలో నిరుద్యోగులకు ఎదురుచూపులే మిగిలాయి. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చీరాగానే నిరుద్యోగుల ఆకాంక్షలు నెరవేర్చడం ఆరంభించింది. ఎల్బీ స్టేడియంలో ఒకేసారి 31వేల మందికి ఉద్యోగ నియామకపత్రాలు అందించాం. వారిలో 483 మంది ఫైర్‌మెన్ కూడా ఉన్నారు. వీరంతా ప్రస్తుతం శిక్షణ పూర్తి చేసుకొని విధుల్లోకి వెళ్తున్నారని అన్నారు. అలాగే తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రభుత్వ ఉద్యోగులకు ఒకటో తేదీనే జీతాలు ఇస్తూ ప్రభుత్వంపై విశ్వాసం కల్పించామని అన్నారు. నిరుద్యోగ యువత నిరసనలు వ్యక్తం చేయాల్సిన అవసరం లేదన్నారు. మంత్రులందరూ అందుబాటులో ఉన్నారనీ.. నిరుద్యోగులు తమ సమ్యలను వారికి విజ్ఞప్తి చేయాలని కోరారు. అవి సహేతుకమైనవైతే తప్పకుండా పరిష్కరిస్తామని, మీ రేవంత్ అన్నగా మీ పట్ల నిబద్ధతతో పనిచేస్తానని సీఎం రేవంత్ అన్నారు.

## ఢిల్లీలో కేంద్ర మంత్రులతో చంద్రబాబు భేటీ



అగ్రనేత న్యూస్ ,అమరావతి : ఏపీ సీఎం చంద్రబాబు ఢిల్లీ పర్యటనలో బిజీబిజీగా ఉన్నారు. నీతి ఆయోగ్ భేటీలో పాల్గొన్న తర్వాత%ౌ%ఆయన కేంద్ర మంత్రులతో సమావేశం అవుతున్నారు. కేంద్ర జల శక్తి మంత్రి సీఆర్ పాటిల్‌తో చంద్రబాబు భేటీ అయ్యారు. పోలవరం ప్రా-జెక్టుకు సంబంధించి%ౌ%తాజా ప్రతిపాదనలకు ఆమోదం తెలపాలని కేంద్ర మంత్రిని బాబు కోరినట్లు తెలుస్తోంది. పోలవరం ప్రాజెక్ట్ మొదటి దశకు అవసం-మైన రూ. 12,500 కోట్ల ప్రతిపాదనలను ఆమోదించాలని కేంద్ర మంత్రి పాటిల్‌ను చంద్రబాబు కోరు. కేంద్ర మంత్రులు రామ్మోహన్‌నాయుడు, పెమ్మసాని కూడా ఈ సమావేశానికి హాజరయ్యారు. తర్వాత మీడియాతో చిట్‌చాట్ చేసిన చంద్రబాబు%ౌ%వైసీపీ హయాంలో పోలవరం ప్రాజెక్టును నాశనం చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. జగన్ చేసిన నష్టాన్ని పూడ్చే బాధ్యత ప్రజలు ఎన్డీయేకు అప్పగించారన్నారు. కేంద్రాన్ని పాత బకాయిలే అడిగామని, కొత్తగా ఏదో ఇచ్చారంటూ రాజకీయం చేయడం సరికాదన్నారు బాబు. గత ఐదేళ్లలో వైసీపీ సర్కార్%ౌ%ఇష్టారాజ్యంగా కేంద్రం నిధులను దారి మళ్లించిందని, ఇదే విషయాన్ని కేంద్రంలోని ఆయా శాఖలు చెబుతున్నాయన్నారు. నవంబర్ నాటికి పోలవరం నిధులు విడుదల చేస్తే ఉపయోగకరంగా ఉంటుందన్నారు.

## తెలంగాణలో రాబోయే 2 రోజుల్లో మోస్తరు వర్షాలు..!



హైదరాబాద్ ,అగ్రనేత న్యూస్ : తెలంగాణలో గత వారం రోజులుగా విస్తారంగా వర్షాలు కురుస్తున్న సంగతి తెలిసిందే. రోజంతా జల్లులు కురుస్తున్న క్రమంలో హైదారాబాద్ వాతావరణ శాఖ మ-రోసారి అలర్ట్ చేసింది. ఉత్తర బంగాళాఖాతం ప్రాంతంలో ఏర్పడిన అల్పపీడనం కారణంగా రాష్ట్రంలో వర్షాలు కురిసే అవకాశం ఉందని ప్రకటించింది. సముద్ర మట్టానికి 7.6 కి. మీ ఎత్తు వరకు ఆవర్తనం విస్తరించి ఉందని, ఈ ప్రభావంతో వచ్చే రెండు రోజుల్లో తెలంగాణలో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని తెలిపారు. ముఖ్యంగా జగిత్యాల, భూపాలపల్లి, కామారెడ్డి, కరీంనగర్, మంచిర్యాల, ములుగు, నిర్మల్, నిజామాబాద్, పెద్దపల్లి, రాజన్న- సిరిసిల్ల, వరంగల్, హన్మకొండ జిల్లాలకు మోస్తరు వర్ష సూచన ఉందని వాతావరణ శాఖ తెలిపింది. ఈ ప్రాంతాల్లో ఈదురుగాలులతో కూడిన భారీ నుంచి అతిభారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని తెలిపారు. గంటకు 30 నుంచి 40 కి.మీల వేగంతో ఈదురు గాలులు వీచే అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరించింది. ఇక హైదరాబాద్‌తో పాటు మరికొన్ని జిల్లాలకు అధికారులు రెడ్ అలర్ట్ జారీ చేశారు. భారీ వర్షాలు కురిసే అవకాశాలు ఉన్న నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించింది. గత 24 గంటల్లో ములుగు జిల్లా తడ్వాయిలో 5.54 సెం.మీ, ఏటూరునాగారంలో 5.49 సెం.మీ, మంగపేటలో 5.28 సెం.మీ, భద్రాద్రి-కొత్తగూడెం జిల్లా భద్రాచలంలో 5.05 సెం.మీ, అశ్వాపురంలో 4.35 సెం.మీ, బూర్గంపాడులో 4.14 సెం.మీ, పెద్దపల్లి జిల్లా శ్రీరాంపూర్‌లో 4.56సెం.మీ, జయశంకర్‌భూపాలపల్లి జిల్లా భూపాలపల్లిలో 4.08 సెం.మీ చొప్పున వర్షపాతం నమోదైనట్లు వాతావరణ శాఖ తెలిపింది.

# అబ్దుల్ కలాం జీవితాన్ని నేటి యువత ఆదర్శంగా తీసుకోవాలి





## - చిలుకా నగర్ బిజెపి డివిజన్ అధ్యక్షులు గోనె శ్రీకాంత్

చిలుకానగర్, జూలై 27( అగ్రనేత ): అబ్దుల్ కలాం ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని విద్యార్థులు ఆదర్శవంతంగా తీసుకోవాలని చిల్కానగర్ డివిజన్ బిజెపి అధ్యక్షులు గోనే శ్రీకాంత్ సూచించారు. శనివారం చిల్కానగర్ బిజెవైయం అధ్యక్షులు డప్పు దత్తసాయి ఆధ్వర్యంలో చిల్కానగర్ లో ఏపీజే అబ్దుల్ కలాం విగ్రహానికి పూలమాలలు వేసి బిజెపి నాయకులు నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా చిలుకానగర్ డివిజన్ బిజెపి అధ్యక్షులు గోనె శ్రీకాంత్ మాట్లాడుతూ ఆఖండ భారత రక్షణ రంగంలో అద్భుత విజయాలు సాధించిన శాస్త్రవేత్త మహోన్నత వ్యక్తి జీవితాంతం దేశం కోసం తపించిన మహోన్నతుడని కొనియాడారు. దేశభక్తులు కలలు కనండి, వాటిని సాకారం చేసుకోండి అంటూ విద్యార్థులలో స్ఫూర్తిని రగిలించి, భావి భారత నిర్మాతలు విద్యార్థులే అని పిలుపు ఇచ్చిన స్వప్నికుడు నిజాయితీకి ప్రతిరూపమని పేర్కొన్నారు. అగ్ర దేశాలు అబ్దుల్ కలాం ని తమ దేశంలో పనిచేస్తే మీరుకోరినంత జీతం ఇస్తామని చెప్పితే కలాం మాత్రం కేవలం నేను భారతదేశం కోసం నా మేధస్సును భరతమాత కోసం మాత్రమే వినియోగిస్తున్నాని దేశంకోసం నేను ఏమి ఆశించకుండా పనిచేస్తున్నాని అబ్దుల్ కలాం చెప్పిన మాటలు నేటి యువత ఆదర్శంగా తీసుకోవాలని మన చదవు, విజ్ఞానం దేశంకోసం వినియోగించాలని గోనె శ్రీకాంత్ పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు పలుగుల యాదగిరి, భద్ర అశ్వన్, పారుపాటి రాంరెడ్డి, కావాలి నర్సింహ్మ, పోలోజు శ్రీనివాస్ చారి, కాసుల రామకృష్ణ గౌడ్, నాంపల్లి అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# కాప్రా డివిజన్ లో జోనల్ కమిషనర్ సుడిగాలి పర్యటన





## - జోనల్ కమిషనర్ దృష్టికి సమస్యలను తీసుకువచ్చిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి

కాప్రా, జూలై 27( అగ్రనేత ): కాప్రా డివిజన్ లో జిహెచ్ఎంసి ఈస్ట్ జోన్ కమిషనర్ హేమంత్ కేశవ్ పటిల్, ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, స్థానిక కార్పొరేటర్ స్వర్ణ రాజు శివమణి లు డివిజన్లోని అన్ని ప్రాంతాల్లో తిరుగుతూ పలు సమస్యలను జోనల్ కమిషనర్ దృష్టికి తీసుకువచ్చారు. ఎన్నో ఏళ్లుగా పెండింగ్ లో ఉన్నాయని తెలుపుతూ వాటి పరిష్కార కొరకు నిధులు మంజూరు చేయాల్సిందిగా కోరడం జరిగింది. సానుకూలంగా స్పందించిన జోనల్ కమిషనర్ వీలైనంత త్వరలో పైన చూపిన పనులన్నింటికీ నిధులు కేటాయించి పనులు పూర్తి చేస్తానని హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో డిప్యూటీ కమిషనర్ ముకుంద్ రెడ్డి ,



ఏ. ఈ అభిషేక్, ఈ. ఈ.హరిలాల్ టౌన్ ప్లానింగ్ ఏసిపి గిరి రాజు, వివిధ విభాగాల అధికారులు, బి ఆర్ ఎస్ నాయకులు బైరీ నవీన్ గౌడ్, మాజీ ప్రధాన కార్యదర్శి గిల్బర్ట్, నాయకులు బంక వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# ఓల్డ్ ఏజ్ హెూం లలో అభినవ్ రెడ్డి జన్మదిన వేడుకలు








## - 300 మంది కి భోజనం అందజేత

కాప్రా, జూలై 27( అగ్రనేత ):పిల్లలు చిన్నతనం నుండే సేవ కార్యక్రమాలు చేస్తే దానివలన మనస్ఫూర్తినిస్తుందని రేగళ్ల అభినవ్ రెడ్డి( టిఆర్ఎస్ రాష్ట్ర యువ నాయకులు రేగళ్ల సతీష్ రెడ్డి కుమారుడు ) నిరూపించారు. శనివారం అభినవ్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా పలు ఓల్డ్ ఏజ్ హెూమ్ లలో అనాధాశ్రమంలో రోడ్లమీద బిక్షాటన చేస్తున్నటువంటి వారికి సుమారు 300 భోజనం అందించడం జరిగింది. పిల్లలతో ఇలాంటి కార్యక్రమాలు చేపియడం వల్ల తల్లిదండ్రులకు చాలా తృప్తిగా ఉందన్నారు. రేగళ్ల అభినవరెడ్డిని ఆదర్శంగా తీసుకోవాలని, ప్రతి ఒక్కరూ పుట్టినరోజు వేడుకలను అనాథల మధ్య, ఓల్డ్ ఏజ్ హెూంలలో జరుపుకోవాలని పలువురు సూచిస్తున్నారు.

# పోటోగ్రాఫర్ కుటుంబానికి చేయూత



అగ్రనేత ప్రతినిధిరామన్నపేటలిమండలంలోని సిరిపురం గ్రామానికి చెందిన ఫోటోగ్రాఫర్ మిర్యాల రామకృష్ణ (38)ది చేనేత కుటుంబమైనప్పటికీ ఫోటోగ్రఫీ చేస్తూ జీవనం సాగిస్తున్నారు. ఆయనకు భార్య సుచరిత, కుమారుడు, కూతురు, అమ్మ ఉన్నారు. పది రోజుల క్రితం రామకృష్ణ అకస్మికంగా మృతి చెందారు. పేద కుటుంబానికి చెందిన రామకృష్ణకు బంధుమిత్రులు, సహావృత్తిదారులు, పద్మశాలీలు, చిన్ననాటి స్నేహితులు, సహవిద్యార్థులు, గ్రామస్తులు, వివిధ పార్టీల నాయకులు, సోషల్ మీడియాలోని వాట్సప్, ఫేస్బుక్ ఇతర గ్రూపుల మానవత వాదుల ద్వారా సమకూరిన పది లక్షల రూపాయలను శనివారం రామకృష్ణ దశదినకర్మ సందర్భంగా మాజీ జడ్పిటిసి పున్న లక్ష్మీజగన్మోహన్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు సిరిగిరెడ్డి మల్లారెడ్డి, మాజీ సర్పంచులు అప్పం లక్ష్మీనర్సు, రాపోలు నిర్మల నరసింహ, మాజీ ఎంపీటీసీలు బడుగు రమేష్, చేనేత సహకార సంఘం మాజీ అధ్యక్షులు అప్పం రామేశ్వరం గ్రామానికి చెందిన వివిధ కుల సంఘాల నాయకులు అందరూ కలిసి రామకృష్ణ కుటుంబ సభ్యులకు చెక్కులను అందజేశారు. అంతకుముందు రామకృష్ణ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను ఓదార్చారి ఎల్లవేళలా అండగా ఉంటామని భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో నాయకులు గోశిక చక్రపాణి, సిరిగిరెడ్డి నర్సిరెడ్డి, ధనుంజయ, అప్పం గోయల్, సాయిని శేఖర్, దాసిరెడ్డి శ్రవణ్ కుమార్ రెడ్డి, పున్న వెంకటేశం, తదితరులున్నారు.

# రామంతపూర్ విజ్ఞాన్ జ్యోతి గ్రామర్ హై స్కూల్లో బోనాల పండుగ సంబరాలు





రామంతాపూర్, జూలై 27 ( అగ్రనేత ):రామంతపూర్, వెంకటరెడ్డి



నగర్ లోని విజ్ఞాన్ జ్యోతి గ్రామర్ హై స్కూల్ ఆవరణలో శనివారం బోనాల పండుగ సంబరాలు, శివసత్తుల ఆటలు, అంబరాన్ని అంటాయి. ఈ సందర్భంగా పాఠశాల డైరెక్టర్ వేములకొండ సోమశేఖర్ మాట్లాడుతూ తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలకు నిలువుటద్దం బోనాల పండుగ, ప్రతి సంవత్సరం ఆషాడ మాసంలో ఆదిపరాశక్తి అవతారాలైనటువంటి గ్రామదేవతలుగా కొలుస్తున్న శ్రీ పోచమ్మ, శ్రీ ఎల్లమ్మ, శ్రీ మైసమ్మ, తదితర దేవతామూర్తులకు బోనం సమర్పించి, ఇంటిల్లిపాదిని , పాడి పంటలను ,సుఖ సంతోషాలతో, ఆయురారోగ్యాలతో, ఉండే విధంగా కాపాడమని అమ్మవారికి బోనం సమర్పించడం జరుగుతుందని పాఠశాల ప్రిన్సిపల్ వేములకొండ సోమశేఖర్ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పోతరాజులుగా వరుణ్, వివేక్, వాసు, ప్రశాంత్, బోనం సమర్పించిన విద్యార్థులు నవ్య శ్రీ, సాయి ప్రణతి, అక్షర , సాయి మనస్విని, ధనశ్రీ, అమూల్య, మనస్విని, శివాని, శ్రుతి ,జాయ్ ,అలేఖ్య భవాని ,సాహోరిక, త దితరులు ఆటపాటలతో, డప్పు మేళాలతో అమ్మవారికి శాఖను అప్పజెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల వైస్ ప్రిన్సిపల్ వేములకొండ రేణుక , పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు ఎంతో ఉత్సాహంగా పాల్గొన్నారు.

# మౌలిక సదుపాయాల కల్పనలో చిల్కానగర్ డివిజన్ నెంబర్ వన్ : కార్పొరేటర్ బన్నాల గీతా ప్రవీణ్





## -అలుపెరగని కార్పొరేటర్ అంతులేని అభివృద్ధి

**చిలుకానగర్, జూలై 27( అగ్రనేత ):** చిల్కానగర్ డివిజన్ కార్పొరేటర్ జిహెచ్ఎంసి స్టాండింగ్ కమిటీ మెంబర్ బన్నాల గీతా ప్రవీణ్ ముదిరాజ్, జిహెచ్ఎంసి ఇంజనీరింగ్ విభాగం ఏ ఈ రాజ్ కుమార్, డి ఈ అఖిల్ రెడ్డి లతో కలిసి చిల్కానగర్ డివిజన్ లోని గుట్టపైన బ్రహ్మంగారి ఆలయం నుంచి మల్లికార్జున్ నగర్ వరకు వేసే సిసి రోడ్డు పనులను పర్యవేక్షించడం జరిగింది. అనంతరం కార్పొరేటర్ గీతా ప్రవీణ్ మాట్లాడుతూ డివిజన్ లో మౌలిక సదు-పాయాలకు పెద్దపీఠం వేస్తున్నామని, ఒక ప్రణాళిక బద్ధంగా డివిజన్ ని అభివృద్ధి చేస్తున్నామని సీవరేజ్ పైప్ లైన్లు పూర్తిచేసిన వెంటనే నూతన మంచినీళ్ల పైప్ లైన్లు వేయడం అనంతరం సిసి రోడ్లతో అన్ని వీధులను దశలవారీగా పూర్తి చేసుకుంటూ ముందుకు సాగుతున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్, సీనియర్ నాయకులు ఎద్దుల



కొండల్ రెడ్డి, సందేపల్లి శ్రీనివాస్ ,బాలేందర్, ఎండి షఫీ, ఎండి హనీఫ్, కుమార్ నర్సింగ్ నేత,బంటి గౌడ్, పాండు, బస్తీ వాసులు అనంతరెడ్డి, సంధ్య రాణి, విజయలక్ష్మి, రమ ,ఆండాలు, లావణ్య ,మున్ని కుమారి ,పూజ, శ్రీనివాస్, ఐలమ్మ తదితరులు పాల్గొన్నారు

# విజ్ఞాన్ జ్యోతి ప్లే స్కూల్లో కలర్స్ డే వేడుకలు





## - ఘనంగా పసుపు ఎరుపు రంగు కలర్స్ డే వేడుకలు

**హబ్సిగూడ, జూలై 27 ( అగ్రనేత ):** హబ్సిగూడ డివిజన్ రామంతపూర్ లోని వెంకటరెడ్డి నగర్ లో గల విజ్ఞాన్ జ్యోతి ప్లే స్కూల్ నర్సరీ ఎల్కేజీ యూకేజీ విద్యార్థిని, విద్యార్థులు పసుపు, ఎరుపు రంగు కలర్స్ డే వేడుకలను ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు పసుపు మరియు ఎరుపు రంగు గల వివిధ రకాల వస్తువులు పూలు పండ్లు కూరగాయలు ఇతర వస్తువులను ప్రదర్శించడం జరిగింది. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపల్ వేములకొండ సోమశేఖర్ మాట్లాడుతూ విద్యార్థులలో దాగి ఉన్నటువంటి జ్ఞానాన్ని వెలికి తీసి, రేపటి భవిష్యత్తు తరాలకు ఉపయోగపడే విధంగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా అనేక రకాల యాక్టివిటీస్ మరియు టాలెంట్ కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని తెలియజేశారు. ఈ కలర్స్ డే వల్ల పిల్లల్లో ఉన్నటువంటి మెమొరీ పవర్ ను పెంచడం జరుగుతుందని, తద్వారా ఆలోచన శక్తి పెరిగి ఉత్సాహంగా, ఉల్లాసంగా ఆడుతూ పాడుతూ చదువు నేర్చుకోవడం జరుగుతుందని తెలియజేశారు. ఈ



కలర్స్ డే వేడుకలలో పాఠశాల వైస్ ప్రిన్సిపల్ వేములకొండ రేణుక ఉపాధ్యాయులు మానస, కృష్ణవేణి, దీప, ఉమా, దమయంతి, శ్రీలత మరియు విద్యార్థిని విద్యార్థులు, తల్లిదండ్రులు ,పాల్గొని విద్యార్థులను ప్రశంసించడం జరిగింది.

# రాష్ట్ర మంత్రులకు శుభాకాంక్షలు తెలిపిన బాలకృష్ణ నాయుడు వాసుదేవరావులు





గూడూరు, అగ్రనేత : రాజధాని అమరావతిలోని సచివాలయంలో పలువురు రాష్ట్ర మంత్రులను వారి చాంబర్లో గూడూరు పట్టణ బిజెపి అధ్యక్షులు బాలకృష్ణ నాయుడు, ప్రముఖ పారిశ్రామికవేత్త వాసుదేవరావులు మర్యాదపూర్వకంగా కలిసి శాలవాలతో సత్కరించి పుష్పగుచ్చాలు అందించి శుభాకాంక్షలు తెలిపారు. ముందుగా రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి అనగాని ప్రసాద్, విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్, గనులు ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర లను కలిసి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం విజయవాడలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో జాతీయ అధికార ప్రతినిధి కొమ్మిరెడ్డి పట్టాభిలను కూడా కలిసి శాలువాలు కప్పి సత్కరించారు. అనంతరం గూడూరు నియోజకవర్గంలోని వివిధ శాఖలలోని సమస్యలపై మంత్రులకు వివరించారు. సంబంధిత శాఖల అధికారులతో చర్చించి పరిష్కరించే విధంగా చూస్తామని హామీ ఇచ్చారు అన్నారు. ఇంకా వీరితోపాటు రాజంపేట పార్లమెంటు టిడిపి రైతు విభాగం అధ్యక్షులు పెరుగు కృష్ణ నాయుడు, బండారు శివప్రసాద్, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ తెలుగుదేశం మహిళా సీనియర్ నాయకురాలు కోనేరు దుర్గా చౌదరి తదితరులు ఉన్నారు.

# కట్ట మైసమ్మ ఆలయ బందోబస్తును పర్యవేక్షించిన పోలీసు అధికారులు.



మల్కాజిగిరి :మల్కాజ్గిరి నియోజకవర్గం, సఫిల్గుడా మినీ ట్యాంక్ బండ్ పైన ఉన్న కట్ట మైసమ్మ గుడి బందోబస్తుని కుషాయిగూడ ఏసీపీ మహేష్ , నేరెడ్ మెట్ సీఐ సందీప్, మల్కాజిగిరి అదనపు సీఐ ట్రాఫిక్ మల్లేష్ , ఎస్ ఐ రమేష్ లతో కలిసి పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఏసిపి మహేష్ మాట్లాడుతూ శాంతి భద్రతలకు ఆటంకాలు కలగకుండా ప్రశాంతంగా పండుగ జరుపుకోవాలని అన్నారు. అనంతరం ఆదివారం కృపా కాంప్లెక్స్ లో జరిగే ఫలహార బండి ఊరేగింపుకి పోలీస్ అధికారులను ఆహ్వానించిన ఉదారి సత్యనారాయణ యాదవ్. ఈ కార్యక్రమంలో మండల రాధాకృష్ణ యాదవ్, ఉదారి సత్యనారాయణ యాదవ్, పూలపల్లి లక్ష్మణ్ ,బాలు గౌడ్, చిన్న యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# గూడూరు డివిజన్ జర్నలిస్ట్ సదస్సు ను జయప్రదం చేయండి



**నేడు గూడూరు లో ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్ట్ జేఏసీ ఆవిర్భావ సదస్సు న్యాయ నిపుణులతో కమిటీ**

గూడూరు, అగ్రనేత : డివిజన్ కేంద్రమైన గూడూరులో నేడు ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధుల సదస్సు నిర్వహిస్తున్నట్లు జే ఏ సీ ప్రతినిధులు జీ.బాబు మోహన్ దాస్,మీజూరు మల్లిఖార్జున రావు,కే.సుబ్రహ్మణ్యం లు తెలిపారు.శనివారం గూడూరు లో వారు మీడియా తో మాట్లాడుతూ ఇటీవల కాలంలో గూడూరు డివిజన్ లో జర్నలిస్ట్ లపై వేధింపులు ఎక్కువవుతున్నాయన్నారు.రాజకీయ ఒత్తిడులతో జర్నలిస్ట్ లపై అక్రమ కేసులు,సోషల్ మీడియా లో నకిలీ విలేఖరుల ఆగడాలను ఎదుర్కొని స్వేచ్ఛ గా వృత్తి బాధ్యతలు నిర్వర్తించుకునేలా సహకారం అందించడమే లక్ష్యం గా జేఏసీ ఏర్పాటు కు శ్రీకారం చూడుతున్నట్లు తెలిపారు.అదే విధంగా జర్నలిస్ట్ లను ఇబ్బందులకు గురిచేసే వారిపై చట్ట పరమైన చర్యలు ఎప్పటికప్పుడు తీసుకునేలా ప్రముఖ న్యాయ నిపుణులతో లీగల్ సెల్ ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు.ఆదివారం ఉదయం 10గంటలకు గూడూరు జాతీయ రహదారి సమీపంలోని ఆషిక్ గ్రాండ్ లో నిర్వహించనున్న సదస్సు ను డివిజన్ లోని ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు పెద్ద సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు దానం సురేంద్ర,నానీ,జమాల్,శరత్ యాదవ్,లక్ష్మణ్,నిరంజన్ తదితరులు పిలుపునిచ్చారు.

# ఎస్ ఆర్ డి జి స్కూల్లో విద్యార్థులు విన్యాసాలు



అగ్రనేత రిపోర్టర్ మల్కాజిగిరి: తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలకు బోనాలు పండుగ ప్రత్యేకంగా నిలుస్తుందని ఎస్ ఆర్ డి జి పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు శ్యామల తెలిపారు. శనివారం ఓల్డ్ నేరేడ్మెట్ లో ని ఎస్ ఆర్ డిజి పాఠశాల విద్యార్థులతో శివాసత్తులు పూనకాలు, పోతారాజులు విన్యాసాలు భాజ భజంత్రీలు మధ్య బోనమెత్తింది ఆషాడ మాసం బోనాలు ఆవరణంలో విద్యార్థినీ విద్యార్థులతో బోనాలు ఉత్సవాలు విద్యార్థినీ విద్యార్థులతో సాంప్రదాయ దుస్తులతో బోనాన్ని అమ్మవారికి దేవాలయానికి తీసుకేళ్ళ నైవేద్యంగా సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. బోనాలు పోతరాజులు విన్యాసాలతో నృత్యాలు చేశారు. ఎస్ ఆర్ డీ జి పాఠశాల ఆవరణం పండుగ వాతావరణం సంతరించుకుంది ఈ సందర్భంగా ఎస్ ఆర్ డి జి పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు శ్యామల మాట్లాడుతూ తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలకు బోనాలు పండగ ప్రత్యేకంగా నిలుస్తుందని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు బృందం, విద్యార్థులు పాల్గొన్నారు

# గంజాయి సాగు, రవాణా చేసిన కఠిన చర్యలు తప్పవు.

**మండల పోలీస్ అధికారి ఎస్ఐ రాజశేఖర్.**



సంగారెడ్డి జిల్లా చీఫ్ బ్యూరో జూలై 27 అగ్రనేత న్యూస్ రిపోర్టర్నా :రాయణఖేడ్ నియోజకవర్గంలో మానూర్ మండలం పరిధిలో శనివారం స్థానిక పోలీస్ కార్యాలయంలో ఎస్ఐ రాజశేఖర్ విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు.అనంతరం ఎస్ఐ రాజశేఖర్ మాట్లాడుతూ...మానూర్ మండల పరిధిలో వివిధ గ్రామాలకు చెందిన ప్రజలకూ ముఖ్య గమనిక ఎవరైనా గ్రామంలో గంజాయి సాగు చేసిన రవాణా చేస్తున్న పట్టుబడితే కేసు నమోదు చేసి జైలుకు పంపడం జరిగింది అని పేర్కొన్నారు.అనంతరం ఎవరైనా పట్టుబడితే వారికి ప్రభుత్వం నుండి వచ్చే ఎలాంటి పథకాలకు అర్హతలు కారు అని తెలిపారు. మండలం పరిధిలో వివిధ గ్రామాల్లో ఎవరన్నా సాగు చేసిన పోలీస్ వారికి తెలియజేయాలి వారి వివరాలు కూడా గోప్యంగా ఉంచబడును అని ఎస్ఐ రాజశేఖర్ సూచించారు.


# ఆర్మూర్ ప్రభుత్వ ఆసుపత్రికి 4గురు వైద్యులు

-ఆరోగ్య శాఖ మంత్రిని కలిసిన వినయ్ రెడ్డి
-ప్రజల ఆరోగ్య రీత్యా వైద్యుల నియామకం
-రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి కి కృతజ్ఞతలు తెలిపిన వినయ్ రెడ్డి



ఆర్మూర్ జూలై 27, అగ్రనేత ప్రతినిధి లిక్కి శ్రావణ్: నిజామాబాద్ జిల్లా ఆర్మూర్ ప్రభుత్వ ఆసుపత్రికి ప్రజల ఆరోగ్యరీత్యా వైద్యులను కేటాయించాలని కోరుతూ రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహను ఆర్మూర్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి పొద్దుటూరి వినయ్ కుమార్ రెడ్డి గారు ఆర్మూర్ నియోజకవర్గం అంకపూర్ గ్రామంలో లాలన వృద్ధ ఆశ్రమానికి వచ్చినప్పుడు మరియు హైదరాబాద్ లోని మంత్రి గారి కార్యలయంలో కూడా కలిసి వినతి పత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా వైద్య విధాన పరిషత్ లో ఉన్న ఆర్మూర్ 100 పడకల ఆసుపత్రిని అన్ని విధాలుగా సదు-పాయాలు కల్పించి ప్రజలకు పూర్తిస్థాయిలో అందుబాటులో తీసుకురావాలని మంత్రిని ఆయన కోరారు. అలాగే ఈమధ్య జరిగిన వైద్యుల బదిలీలో ఆర్మూర్ నుండి వైద్యులు ఇతర ప్రభుత్వ ఆసుపత్రులకు బదిలీ అయి వెళ్లారని, ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించే విధంగా చూడాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఆసుపత్రిలో వైద్యుల కొరత ఉన్నందున ఆ ఖాళీలను భర్తీ చేయాలని వినతి పత్రాన్ని మంత్రికి ఆయన అందజేశారు. ఈ మేరకు వైద్య ఆరోగ్యశాఖ మంత్రి స్పందిస్తూ ఆర్మూర్ ప్రభుత్వ ఆసుపత్రికి వైద్యులను నియమిస్తూ ఆరోగ్య శాఖ నుండి ఉత్తర్వులు వెలువడ్డాయి. ఈ మేరకు ఇదివరకు కీళ్లు, ఎముకల వైద్య నిపుణులు డాక్టర్ అమృతరామ్ రెడ్డిని తిరిగి ఆర్మూర్ ప్రభుత్వ ఆసుపత్రిలో నియమిస్తూ ఉత్తర్వులను జారీ చేశారు. ఆయనతో పాటు చాతి వైద్య నిపుణులు డాక్టర్ బల్వీర్ సింగ్, కంటి వైద్య నిపుణురాలు డాక్టర్ స్నేహ, దంత వైద్యులు డాక్టర్ సతీష్ లను ఆర్మూర్ ప్రభుత్వ ఆసుపత్రికి నియమిస్తూ వైద్య ఆరోగ్యశాఖ నుండి ఉత్తర్వులు వెళ్ళినట్లు ఆయన తెలిపారు.మంత్రిగారు వైద్యులనే కాక ఆసుపత్రికి సంబంధించిన 22 మంది స్టాఫ్ నర్సులని మరియు ఒక సీనియర్ అసిస్టెన్స్ కూడా ఇవ్వడం జరిగింది.వైద్యులకు కేటాయించినందుకు రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి కి వినయ్ కుమార్ రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు.

# ఖేడ్ ఎమ్మెల్యే డాక్టర్ పి సంజీవ్ రెడ్డి కు సన్మానించిన ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్ జి రమేష్



సంగారెడ్డి జిల్లా చీఫ్ బ్యూరో జూలై 27 అగ్రనేత న్యూస్: సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ నియోజకవర్గంలో నారాయణఖేడ్ పట్టణం పరిధిలో ప్రభుత్వ ఆసుపత్రిలో సూపరింటెండెంట్ గా జి రమేష్ బాధ్యతలు చేపట్టిన సందర్భంగా శుక్రవారం నారాయణఖేడ్ నియోజకవర్గం శాసనసభ్యులు డాక్టర్ పి సంజీవ్ రెడ్డి కు స్వగృహంలో మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శాలువాలతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.అనంతరం ఖేడ్ ఎమ్మెల్యే డాక్టర్ పి సంజీవ్ రెడ్డి మాట్లాడుతూ..... వైద్య విధానం ఎలాంటి నిర్లక్ష్యం చేయకుండా ప్రతి ఒక్కరూ మెరుగైన వైద్యం అందించాలని పేర్కొన్నారు.

# కార్మికుల సంక్షేమం పట్టించుకోని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల బడ్జెట్




**కార్మికుల హక్కుల సాధనకు ఐక్యంగా ఉద్యమించాలి.**
**సిఐటియు జిల్లా మాజీ అధ్యక్షులు అతిమేల మానిక్.**

సంగారెడ్డి జిల్లా చీఫ్ బ్యూరో రిపోర్టర్ జూలై 27 అగ్రనేత న్యూస్ రిపోర్టర్కేం :ద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రవేశపెట్టిన బడ్జెట్లో కార్మికుల సంక్షేమం గురించి పట్టించుకోలేదని కార్మికుల సంక్షేమం కోసం బడ్జెట్ సవరించి నిధులు కేటాయించాలని సిఐటియు మాజీ జిల్లా అధ్యక్షులు అతిమేల మానిక్ డిమాండ్ చేశారు
ఈరోజు సిఐటియు నారాయణఖేడ్ డివిజన్ కార్యకర్తల సమావేశం స్థానిక కార్యాలయంలో జరిగింది ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇటీవల కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం 2024- 2025 సంవత్సరానికి గాను బడ్జెట్ లను ప్రవేశపెట్టినాయి. ఈ బడ్జెట్లో కార్మికుల సంక్షేమం కోసం ఊసే లేదు అని అన్నారు కోట్లాదిమంది సంఘటితం అసంఘటిత రంగంలో కార్మిక వర్గం పనిచేస్తున్నారని అన్నారు కానీ వారి కనీస వేతనం ఈఎస్ఐ పిఎఫ్ పెన్షన్ రెగ్యులరైజేషన్ ఉద్యోగ భద్రత గృహ నిర్మాణం వంటి గురించి అసలు ప్రస్తావనే లేదని అన్నారు అంగన్వాడి ఆశ మునిసిపల్ గ్రామపంచాయతీ మిషన్ భగీరథ మధ్యాహ్న భోజనం కార్మికులు అసంఘటిత పనిచేస్తున్న అమాలి ఆటో తోపుడుబండ్లు మోటార్ ట్రాన్స్పోర్ట్ కార్మికులు సంక్షేమం లేదని అన్నారు వివిధ ప్రభుత్వ శాఖల్లో పని చేస్తున్న కాంట్రాక్టు ఔట్సోర్సింగ్ ఉద్యోగస్తులకు రెగ్యులర్ చేయాలని వారికి ఉద్యోగ భద్రత కల్పించాలని రిటర్మెంట్ బెనిఫిట్ ఇవ్వాలని రిటర్మెంట్ తర్వాత సగం జీవితం పెన్షన్ గా ఇవ్వాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కార్మిక హక్కులను కాలరేస్తే కార్మికులను ఐక్యం చేసి ఉద్యమాలు చేస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో వివిధ కార్మిక విభాగాల నాయకులు అనురాధ బసంతి చంద్రకళ
శకుంతల ఏసు రాజు నర్సింలు అంజన్న సాయమ్మ జ్యోతి వెంకటమ్మ తదితరులు పాల్గొన్నారు.


# మంత్రి కోమటిరెడ్డిని విమర్శించే అర్హత హరీష్ రావుకు లేదు



డిసిసి మాజీ ప్రధాన కార్యదర్శి తాటిపాముల శేఖర్ గౌడ్

అగ్రనేత ప్రతినిధిరామన్నపేట ప్రత్యేక : తెలంగాణ రాష్ట్రం కోసం మంత్రి పదవిని తృణప్రాయంగా వదిలేసిన ప్రస్తుత రాష్ట్ర రోడ్డు భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డిని విమర్శించే హక్కు హరీష్ రావు కు లేదని డిసిసి మాజీ ప్రధాన కార్యదర్శి తాటిపాముల శేఖర్ గౌడ్ అన్నారు. శనివారం రామన్నపేటలో ఆయన విలేకరులతో మాట్లాడారు. తెలంగాణ ఉద్యమ సమయంలో యువత భావోద్వేగాలను రెచ్చగొట్టి వారి ఆత్మహత్యలకు కారణమైన హరీష్ రావు కోమటిరెడ్డిని విమర్శించడం సిగ్గుచేటు అన్నారు. కాంగ్రెస్ ప్రజా పాలనకు వస్తున్న ఆదరణను చూసి ఓర్వలేక హరీష్ రావు ప్రభుత్వంపై లేనిపోని ఆరోపణలు చేస్తూ తెలంగాణ సమాజాన్ని తప్పుదోవ పట్టిస్తున్నారని ఆరోపించారు. తెలంగాణ సమాజానికి కోమటిరెడ్డి అభిమానులకు హరీష్ రావు బేషరతుగా క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. హరీష్ రావును ఉమ్మడి నల్లగొండ జిల్లాలో అడుగుపెట్టనీయమని హెచ్చరించారు

# రిపోర్టర్ శివ యాదవ్ ఇంట్లో అమ్మవారి ఆషాడం మాస ఉత్సవాలు



అగ్రనేత రిపోర్టర్ మల్కాజిగిరి :ఆషాడం మాసం అమ్మవారి బోనాల సందర్భంగా.మల్కాజ్గిరి లోని సీనియర్ జర్నలిస్ట్ శివా యాదవ్ ఇంట్లో ఘనంగా అమ్మవారి ఘటం ఊరేగింపు కార్యక్రమం ఒడి బియ్యం కార్యక్రమం. డప్పుల మూతలు శివసత్తుల ఆటలు. భక్తుల యొక్క సంతోషాల మధ్య ఎంతో ఘనంగా ఈ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రిపోర్టర్ శివ యాదవ్ కుటుంబంతో పాటు స్థానిక కాలనీవాసులు భక్తులు మిత్రులు పాల్గొన్నారు

# పాలేరు నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్ష ఎన్నికకు నామినేషన్ దాఖలు చేసిన యువజన కాంగ్రెస్ నాయకులు పిడమర్తి రాజేష్ .

తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా యువజన కాంగ్రెస్ విభాగం ఎన్నికల నోటిఫికేషన్ ను జాతీయ యువజన కాంగ్రెస్ కమిటీ ఎన్నికల నోటిఫికేషన్ ను విడుదల చేసింది. ఈ సందర్భంగా పాలేరు నియోజకవర్గ అధ్యక్ష పదవికి తిరుమలాయపాలెం మండలం తిపా- ర్రెడ్డిగూడెం గ్రామానికి చెందిన యువజన నాయకులు పిడమర్తి రాజేష్ తమ నామినేషను ఆన్లైన్ దాఖలు చేశారు.. ఈ సందర్భంగా పిడమర్తి రాజేష్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం లో ప్రజా ప్రభుత్వం ఏర్పాటు కు సోషల్ మీడియా వేదికగా ఎంతో కృషి చెయ్యడం జరిగిందిని,గత ప్రభుత్వం వైఫల్యాలు ను ఎప్పటికప్పుడు సోషల్ మీడియా వేదిక ద్వారా ప్రజల ముందు ఉంచడం జరిగింది..నాడు పీసీసీ ఇచ్చిన పిలుపు మేరకు ప్రతి యొక్క కార్యక్రమం లో పాల్గొనడం జరిగింది..నియోజకవర్గ వ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీ సభ్యత్వ నమోదు, హాత్ సే హాత్ తదితర కార్యక్రమాలలో లో పాల్గొని వాటిని విజయవంతం చేయడం జరిగింది..జరిగిన ఎమ్మెల్యే, ఎంపీ ఎలక్షన్స్ లో పార్టీ అభ్యర్థుల గెలుపు కొరకు ప్రచారం చేసి, గెలిపించడం కొరకు పనిచేయడం జరిగింది..నిరంతరం పార్టీ యొక్క గెలుపు మరియు శ్రేయస్సు కొరకు పరిచేసిన నాకు ఈ ఎన్నికల్లో నా గెలుపు



కొరకు సహకరించగలరు అని పార్టీ నాయకులకు మరియు యు- వజన కాంగ్రెస్ మిత్రులను మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను..ఆగష్టు 5 నుంచి సెప్టెంబర్ 5 వరకు జరుగు ఆన్లైన్ వోటింగ్ లో మెంబర్షిప్ తీసుకోని నా గెలుపు కు సహకరించగలరు మనవి.

# నివాళులర్పించిన వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు

ఖమ్మం అగ్రనేత : తల్లాడ మండలం బుల్లిపాడు లో సీనియర్ నాయకులు తుమ్మల నాగేశ్వరావు గారి ప్రధాన అనుచరులు జక్కంపూడి కృష్ణమూర్తి గారు ఈరోజు పరమపదించిన విషయం తెలుసుకొని వారి పార్థివ దేహానికి పూలమాలవేసి,నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేసిన తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రివర్యులు గౌరవ శ్రీ తుమ్మల నాగేశ్వరరావు గారు పాల్గొన్న ముఖ్య నాయకులు. రాష్ట్ర గిడ్డంగిల కార్పొరేషన్ చైర్మన్ రాయల నాగేశ్వరావు ,జిల్లా అధ్యక్షులు పువ్వాలా దుర్గాప్రసాద్ గారు, తుపాకుల ఎలగొండ స్వామి తదితర ముఖ్య నాయకులు పాల్గొన్నారు



# విద్యారంగాన్ని విస్మరించిన కాంగ్రెస్ ప్రభుత్వం



ఖమ్మం అగ్రనేత :రాష్ట్ర బడ్జెట్ లో విద్యారంగ అభివృద్ధిని విస్మరించిన కాంగ్రెస్ ప్రభుత్వం.విద్యార్థి ఉద్యమాలను ఉధృతం చేస్తాం పి.డి.ఎస్.యు. యూనివర్సిటీల జాతీయ కన్వీనర్ ఎస్. నాగేశ్వరరావు తెలంగాణ రాష్ట్ర వార్షిక బడ్జెట్ లో విద్య రంగానికి సరిపడా నిధులు కేటాయించకుండా విద్యారంగా అభివృద్ధిని రాష్ట్రంలోని రేవంత్ రెడ్డి ప్రభుత్వం పూర్తిగా విస్మరించిందని, విద్య రంగాన్ని పరిరక్షించుకోవడానికి విద్యార్థులు పెద్ద ఎత్తున ఉద్యమాలకు సిద్ధం కావాలని పి.డి.ఎస్.యు. యూనివర్సిటీల జాతీయ కన్వీనర్ ఎస్. నాగేశ్వర్ రావు విద్యార్థి లోకానికి పిలుపునిచ్చారు. శనివారం ఖమ్మం జిల్లా కేంద్రంలోని సి.పి.ఐ (ఎం.ఎల్) మాస్ లైన్ ఆఫీసులోనీ రామనర్సయ్య విజ్ఞాన కేంద్రంలో పి.డి.ఎస్.యు. తెలంగాణ రాష్ట్ర కార్యవర్గ సమావేశం రాష్ట్ర అధ్యక్షులు పి.రామకృష్ణ అధ్యక్షతన జరిగింది.ఈ సమావేశానికి విచ్చేసిన ఎస్.నాగేశ్వర్ రావు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో గత పది సంవత్సరాలుగా విధ్వంసానికి గురైన విద్యారంగాన్ని గాడిలో పెట్టి పూర్తిస్థాయిలో అభివృద్ధి చేస్తానని హామీ ఇచ్చి గద్దెనెక్కిన కాంగ్రెస్ నేతృత్వంలోని రేవంత్ రెడ్డి ప్రభుత్వం రాష్ట్ర బడ్జెట్లో విద్యారంగానికి అరకొరగా 7.3% నిధులు కేటాయించడం విద్యారంగాన్ని విస్మరించడమేనని ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్రం లోని విద్యాసంస్థలు, విశ్వవిద్యాలయలలో విద్యా ప్రమాణాలు దెబ్బతిని, విద్యారంగం పూర్తి సంక్షోభంలో కూరుకుపోయిందనీ అన్నారు. విద్యారంగానికి కేటాయించిన నిధులు విద్యాసంస్థల నిర్వహణకు, టీచింగ్, నాన్ టీచింగ్ సిబ్బంది జీతభత్యాలకు మాత్రమే సరిపోతాయి తప్ప విద్యారంగ నాణ్యత ప్రమాణాల అభివృద్ధికి, పరిశోధనల అభివృద్ధికి ఏమాత్రం సరిపోవని అన్నారు. గత మూడు సంవత్సరాలుగా విద్యార్థుల పెండింగ్ స్కాలర్షిప్ , ఫీజు రీయింబర్స్మెంట్ ,మెస్, కాస్మోటిక్ చార్జీలను పూర్తిగా తక్షణమే విడుదల చేయాలని అన్నారు. స్టూడెంట్ మేనేజ్మెంట్ హాస్టల్స్ కు, ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీ రెసిడెన్షియల్స్ కు స్వంత భవనాలు ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సమస్యలకు నిలయాలుగా మారిన ప్రభుత్వ యూనివర్సిటీలు, కళాశాలలు, సంక్షేమ హాస్టల్స్, గురుకులాల అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం బాధ్యతగా ముందుకు రావాలని విజ్ఞప్తి చేశారు. లేనియెడల విద్యార్థి పోరాటాలను తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో పి.డి.ఎస్.యు. తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎన్. ఆజాద్, రాష్ట్ర ఉపాధ్యక్షులు బి.నరసింహా రావు, కాంపాటి పృథ్వి, సహాయ కార్యదర్శి ప్రవీణ్, కోశాధికారి సురేష్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వెంకటేష్, సుమంత్ ,గణేష్, అనిల్, నరేందర్, సతీష్, తిరుపతి, రాకేష్, పవిత్ర తదితరులు పాల్గొన్నారు.

# రాయల చంద్రశేఖర్ సంస్మరణ దినం జయప్రదం చేయండి

కూసుమంచి అగ్రనేత : కామ్రేడ్ రాయల చంద్రశేఖర్ సంస్మరణ సభను జయప్రదం చేయండి పోస్టరావిష్కరణ జులై 28న ఆదివారం




ఉదయం 10 గంటలకు ఖమ్మం లో ఎస్ ఆర్ గార్డెన్స్ లోఈనాడు ఆఫీస్ కు ఎదురుగా జరిగే సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ కేంద్ర కమిటీ సభ్యులు రాయల చంద్రశేఖర్ సంస్మరణ సభ ను జయప్రదం చేయండని పార్టీ ఖమ్మం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు సి వై పుల్లయ్య పిలుపునిచ్చారు. శనివారం వైరాలో మాస్ లైన్ కార్యాలయం విక్రమ్ భవన్ లో ప్రెస్ మీట్, పోస్టా విష్కరణ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా కార్యక్రమాన్ని ఉద్దేశించి పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు సి వై పుల్లయ్య మాట్లాడుతూ, 1975 ఎమర్జెన్సీ నాటికి చదువు వదిలేసి విప్లవోద్యమ నిర్మాణం కోసం రాసి జీవితానికి వెళ్ళాడని, సత్తుపల్లి మణుగూరు, అశ్వాపురం ప్రాంతాలలో, అన్నారు. రాయల చంద్రశేఖర్ పార్టీ ఏ బాధ్యతలను ఇచ్చిన ఎలాంటి శషభిషలు లేకుండా అంకితభావంతో భుజాలకె త్తుకున్నాడన్నారు. నిర్బంధకాలంలో సైతం కార్యకర్తలతో సంబంధాలు నేర్పాడని పోలీస్ దాడుల సమయంలో కూడా ఎంతో సాహసంతో ధైర్యంగా వ్యవహరించాడని కార్యకర్తలకు ప్రజలకు ఎంతో అండగా ఉంటూ విశ్వాసాన్ని కలిగించాడని ఆయన అన్నారు . కనుక జులై 28న ఖమ్మంలో ఎస్ ఆర్ గార్డెన్స్ లో ఉదయం 10 గంటలకు జరిగే సమ- స్తమైన సభలో ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. వేలేరుపాడు ప్రాంతంలో ప్రతిఘటన దళాలలో పనిచేశాడని పార్టీ వైరా డివిజన్ కార్యదర్శి కే అర్జున్ రావు, కన్నెగంటి వెంకటి, కన్నెగంటి నవీన్ తదితరులు పాల్గొన్నారు.

# మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత

అగ్రనేత ప్రతినిధిరామన్నపేట మండలం సిరిపురం గ్రామానికి చెందిన మిర్యాల రామకృష్ణ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. మృతుని కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు గంగుల రాజిరెడ్డి రామకృష్ణ చిత్రపటానికి పూలమాలవేసి నివాళు లర్పించారు.కుటుంబ సభ్యులను పరామర్శించి రూ.10 వేలు ఆర్థిక సహాయం అందించారు. ఈ కార్యక్రమంలో జినుకల ప్రభాకర్, పున్న జగన్, గుత్తా నర్సిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



# రామన్నపేటలో ఉత్సాహపూరితంగా ప్రారంభమైన రాజకీయ శిక్షణా తరగతులు






అగ్రనేత ప్రతినిధిరామన్నపేటలిసామాజిక సమస్యలపై కార్మికవర్గ దృక్పదంతో ఉద్యమించాలని సిఐటియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాలడుగు భాస్కర్ పిలుపునిచ్చారు. మండల కేంద్రంలో సిఐటియు జిల్లా స్థాయి రాజకీయ శిక్షణా తరగతులు స్థానిక ఎస్.యం.ఎల్.ఎస్ ఫంక్షన్ హాల్ లో ఉత్సాహపూరితంగా ప్రారంభమయ్యాయి. శిక్షణా తరగతుల ప్రారంభ సూచికగా జిల్లా అధ్యక్షులు దాసరి పాండు సిఐటియు జండా ఆవిష్కరణ చేశారు. అనంతరం అమర వీరులకు జోహార్లు అర్పించారు.శిక్షణా తరగతులకు జిల్లా కార్యదర్శి కల్లూరి మల్లేశం ప్రిన్సిపాల్ గా వ్యవహరించారు. ఈ సందర్భంగా సిఐటియు రాష్ట్ర కార్యదర్శి పాలడుగు భాస్కర్ ముఖ్య అతిథిగా హాజరై శిక్షణా తరగతులను ప్రారంభించి సామాజిక సమస్యలు - కార్మికవర్గ దృక్పదం అనే అంశంపై క్లాస్ బోదించి మాట్లాడుతూ సమాజంలో అనాదిగా వస్తున్న అంతరాలను రుపు మాపేందుకు కార్మికులు సంఘటితంగా ఉద్యమించాలన్నారు. కులం,మతం,అంతరాల పేరుతో కార్మికులను పాలకవర్గాలు,పెట్టుబడిదారులు విచ్చిన్నం చేసి ఆర్థిక,శ్రమ దోపిడి చేస్తున్నాయన్నారు. సమాజంలో శ్రమ పాత్ర కీలకమైనది శ్రమకు తగిన ప్రతిఫలం కోసం సిఐటియు ఆద్వర్యంలో దేశ వ్యాప్తంగా అనేక కార్మిక ఉద్యమాలు జరిగాయని అన్నారు. ప్రభుత్వాలు మారుతున్నా కార్మికులపట్ల దోపిడి పలు రూపాల్లో పెరుగుతుందన్నారు. శ్రామిక మహిళలపై పని ప్రదేశాల్లో జరిగే వేదింపులు, పురుషాదిపత్యంపై చైతన్యంతో పోరాటం నడపాలన్నారు. ఈ కార్యక్రమంలో శిక్షణా తరగతుల ఆహ్వాన సంఘం చైర్మన్ తిరుగుడు మల్కికార్జున్, రైతు సంఘం జిల్లా అధ్యక్షులు మేక అశోక్ రెడ్డి, సిఐటీయు జిల్లా ఉపాధ్యక్షులు దోనూరి నర్సిరెడ్డి, యండి పాష, గొరిగె సోములు, తుర్కపల్లి సురేందర్, సహాయ కార్యదర్శులు బోడ బాగ్య, మాయ కృష్ణ, పుప్పాల గణేష్, సుబ్బూరి సత్యనారాయణ, అంగన్ వాడి యూనియన్ జిల్లా అధ్యక్షులు రమా కుమారి, వ్య.కా.స జిల్లా సహాయ కార్యదర్శి జల్లల పెంటయ్య, జిల్లా కమిటీ సభ్యులు బొడ్డుపల్లి వెంకటేశం, గ్రామ పంచాయతీ, భవన నిర్మాణ, హమాలి, ట్రాన్స్ పోర్ట్, అంగన్ వాడీ, ఆశా, ఎ.ఎన్.యం, మద్యాహ్నబోజ, మిషన్ బగీరథ కంపనీ వివిద రంగాల కార్మికులు పాల్గొన్నారు.

# రోటరీక్లబ్ ఆధ్వర్యంలో వివిధ రంగాలలో విశిష్ట వ్యక్తులకు సన్మానం




ఆర్మూర్ జూలై 27 అగ్రనేత ప్రతినిధి లిక్కి శ్రావణ్ :ఆర్మూర్ పట్టణంలో రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో శనివారం వివిధ రంగాలలో నిష్ణాతమైన పరిజ్ఞానం గల వ్యక్తులకు గుర్తించి వారికి ప్రోత్సహించడంలో భాగంగా వారిని గురువులుగా భావించిన స్పెషలిస్టులు పిఓపి సీలింగ్ వర్క్ లో నర్సింలు, రేడియో ఎలక్ట్రానిక్ మెకానిజంలో రేడియో హనుమాన్లు, స్క్రీన్ ప్రింటింగ్ లో రాస రాము, వెల్డింగ్ లో నవాబ్ లు వారు ఎంచుకున్న రంగంలో సేవలు అందిస్తున్నందుకు గాను అభినందిస్తూ శాలువలు,పూలమాలలు జ్ఞాపికలతో సత్కరించడం జరిగింది.ఈ సందర్భంగా రోటరీ అధ్యక్షులు రజనీష్ కిరాడ్ మాట్లాడుతూ ఒక్కొక్క వ్యక్తి ఒక్కొక్క రంగంలో నైపుణ్యం కలిగి ఉంటాడని,ఆ కళా నైపుణ్యం ఆయనతోనే అంతం కాకుండా ముందు తరాలకు తీసుకెళ్లడానికి శిష్యులను ఎంచుకొని తగిన రీతిలో తర్ఫీ దునిస్తూ వారి అనుభవ పరిజ్ఞానాన్ని శిష్యులకు శిక్షణ రూపంలో అందిస్తున్నందుకు ఈ ప్రత్యేక నైపుణ్యం గల వ్యక్తులు అభినందనీయులన్నారు. సన్మాన గ్రహీతలు మాట్లాడుతూ ఇంత అనుభవంతో ఎందరెందరో శిష్యులకు ఈ విద్యను నేర్పిన మమ్మల్ని ఎక్కడా సన్మానించలేదని,రోటరీ ఆధ్వర్యంలో మా సేవల్ని గుర్తించి,మమ్మల్ని సన్మానించడం చాలా సంతోషంగా ఉందని, ఈ సందర్భంగా రోటరీ అధ్యక్షులు రజనీష్ కిరాడ్ కు మా ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రోటరీ ప్రధాన కార్యదర్శి రాస ఆనంద్, కోశాధికారి పిట్ల శశిధర్,రోటరీ సభ్యులు ఫాస్ట్ గవర్నర్ ఎన్ వి హనుమంత రెడ్డి, మోత్కూర్ లింగాగౌడ్, కాంతి గంగారెడ్డి,పుష్పాకర్ రావు, చరణ్ రెడ్డి,దాసరి స- నీల్ కుమార్,సురేష్,చెవిటి లింబాద్రి, వంగ వివేకానంద్ తదితరులు పాల్గొన్నారు.

# ఫ్యూచర్ లైన్ కిడ్స్ పాఠశాలలో ఘనంగా బోనాల పండుగ



ఆర్మూర్ జూలై 27, అగ్రనేత ప్రతినిధి లిక్కి. శ్రావణ్: నిజామాబాదు నగరంలోని ఫ్యూచర్ లైన్ కిడ్స్ పాఠశాలలో బోనాల కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్కూల్ ప్రధానోపాధ్యాయులు, ప్రియాంక, స్వప్న మాట్లాడుతూ బోనాల పండుగ తెలంగాణ మహిళ సంస్కృతి సాంప్రదాయాలను తెలియజేసే పండుగ కావున విద్యార్థిని విద్యార్థులకు తెలంగాణ సంస్కృతిక ఆచార వ్యవహారాలను ప్రతిబింబించేలా ప్రతి ఒక్క విద్యార్థి తెలుసుకోవాలని ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నామని అన్నారు రాష్ట్రంలో బోనాల పండుగ ఆషాడ మాసంలో నిర్వహించడం ప్రత్యేక సంప్రదాయం. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు లత, సుమలత, గౌతమి, జమున, సంధ్యారాణి,విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు

# ఆర్మూర్ శ్రీ చైతన్య పాఠశాలలో ఘనంగా బోనాల పండగ



ఆర్మూర్ జూలై 27, అగ్రనేత ప్రతినిధి లిక్కి. శ్రావణ్ కుమార్ : ఆర్మూర్ పట్టణ కేంద్రంలోని శ్రీ చైతన్య పాఠశాలలో శనివారం నాడు ముందస్తు బోనాల పండుగ సందర్భంగా ప్రీ ప్రైమరీ విద్యార్థినులు బోనామెత్తారు,విద్యార్థులు పోతరాజు వేషధారణలో సందడి చేశా- రు.ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ ముత్తు నందిపాటి మాట్లాడుతూ బోనాల ఉత్సవాలు గ్రామ దేవతలను ఆరాధించే పండుగగా జరుపుకుంటారని, బోనం అంటే భోజనం,తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలకు ఈ పండగ ఎంతో ప్రసిద్ధి అని ప్రీ ప్రైమరీ విద్యార్థినీ విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ ముత్తు నందిపాటి , ప్రీ ప్రైమరీ కో ఆర్డినేటర్ శ్రీ విద్య,మరియు అధ్యాపక బృందం పాల్గొన్నారు

Printed, Published and Owned by UPPUGALLA SANTHOSH KUMAR H.NO. 10-19/286/1, RAVINDRA NAGAR COLONY, NAGARAM VILLAGE, KEESERA MANDAL, DIST.RANGA REDDY, PIN -500083, TELANGANA, Printed at SRI SAI GRAPHICS 9-52/3, ROAD NO.8,S.V.NAGAR, NAGARAM KEESARA, DIST. RANGA REDDY, PIN -500083, TELANGANA . RNI No : TELTEL/2015/66279 Editor : UPPUGALLA SANTHOSH KUMAR Cell : +918247019090. Email : agranetha@gmail.co